రాగం :
తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి
సంగీతం :
గానం :

# 106. సత్యం శివం సుందరం

ప॥ సత్యం శివం సుందరం - ఈ జగము సాయి మందిరం

మనిషి మనసున మమత నింపిన సాయి పలుకే చందనం ॥సత్యం॥

చ॥1 బంగారు పలుకుల చినుకు - చిరు రంగారు ముత్యాలకూరుపు

పొంగారు సుషమా తరంగాల నూగాడు సత్యస్వరూపమౌ వేలుపు ॥సత్యం॥

చ॥2 కరుణ వెలిగే సూర్యకిరణం - అది నరనారుల తమోహరణం

పరమశివరూపమై పాపాల చెరదీర్చు శ్రీసాయి నామస్మరణం ॥సత్యం॥

చ॥3 ఆణిముత్తెపు దివ్యహారం - అందు కానిపించని ఆత్మసూత్రం

వేణుగీతిగా మధుర నాదాల ప్రణుతించు సుందరం సాయిసూక్తం ॥సత్యం॥